తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
9 మార్చి 2026
పేజీలు : 08



గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి హాకీ స్టేడియంలో ఎఫ్ఐహెచ్ హాకీ మహిళల ప్రపంచ కప్ క్వాలిఫైయర్స్ 2026 టోర్నమెంట్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## గచ్చిబౌలిలో హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ ప్రారంభం

**శేరిలింగంపల్లి, మార్చి 8 (జనంసాక్షి) :** భాగ్యనగరం మరో అంతర్జాతీయ క్రీడా వేదికకు ఆదివారం సాక్షి భూతంగా నిలిచింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి పరిధి హాకీ స్టేడియంలో 'మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్-2026' పోటీలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్), తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మెగా ఈవెంట్‌లో ఎనిమిది దేశాల జట్లు పోటీపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రాష్ట్ర క్రీడా శాఖా ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగింది. తొలి రోజు పోటీలకు సైబరాబాద్ పోలీస్ బాస్ డాక్టర్ ఎం. రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి పోటీలు నగరంలో నిర్వహించడం యువ క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. మ్యాచ్ లకు సంబంధించి పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ ఢ ఎం.డి డాక్టర్ ఎ. సోనిబాలా దేవి కూడా పాల్గొన్నారు. మొత్తం ఎనిమిది జట్లు రెండు పూల్‌లుగా విడిపోయి లీగ్ దశలో తలపడుతున్నాయి. ఆదివారం మధ్యాహ్నం 12:45 గంటలకు ఇంగ్లాండ్- ఇటలీ మధ్య తొలి మ్యాచ్ జరుగగా అనంతరం కొరియా-ఆస్ట్రియా, స్కాట్లాండ్-వేల్స్ జట్లు పోటీ పడ్డాయి. స్వదేశీ గడ్డపై భారత మహిళల జట్టు బోణీ కొట్టాలని అభిమానులు ఆశిస్తున్నారు.



మిగతా మెయిన్‌లో

## ఇలా కూలుస్తున్నారు అలా కట్టేస్తున్నారు

### శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్‌లో అస్తవ్యస్తం

- వేలకోట్ల అక్రమ నిర్మాణాలపై అధికారులు మౌనం
- జెవి కాలనీలో హైడ్రామా.. రాత్రికి రాత్రే మరమ్మత్తులు
- ప్రజాప్రతినిధుల ఫిర్యాదులు లెక్కచేయకుండా అవినీతి
- రాష్ట్రస్థాయి ప్రక్షాళన కావాలని ప్రజల డిమాండ్

*తెలంగాణలో హైడ్రా అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల స్వాధీనంపై ప్రత్యేక దృష్టితో ముందుకు సాగుతున్నప్పటికీ, శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగంలో వేలకోట్ల రూపాయల కుంభకోణాలు బట్టబయలవుతున్నాయి. జిహెచ్ఎంసీ ప్రతిష్టకు దెబ్బ మీద దెబ్బ పడుతున్నా, అధికారులు ధోరణి మార్చుకోకపోవడంతో స్థానికులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో ఏం జరుగుతుందో ఎవరికీ అంతుబట్టడంలేదని, రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలో నిజాయితీగా పనిచేసే అధికారులు లేరని ప్రజలు మిలియన్ డాలర్ ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.*

శేరిలింగంపల్లి, మార్చి 8:





### సోషల్ మీడియా, జర్నలిజంపైన...

సోషల్ మీడియాలో ప్రసారమయ్యే తప్పుడు కథనాలపై ఫిర్యాదు చేయడానికి వేదిక ఏర్పాటు చేస్తామని, జర్నలిస్టుల ముసుగులో కొందరు చేసే పనులను అరికట్టాలని అన్నారు. ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టులకు తేడా లేదని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు త్వరలో ఇస్తామని, ఫ్యూచర్ సిటీలో మంచి కాలనీ డిజైన్ చేస్తామని హామీ ఇచ్చారు. నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి అందరి సహకారం కావాలని, తెలంగాణ ప్రజలను నిషేధిస్తే వారు మనల్ని నిషేధిస్తారని, గతంలో ఉత్సవ విగ్రహంలా కనిపించేవాడు నేను రోజూ కనిపిస్తున్నానని మేయర్ శ్రీనివాస్ తెలిపారు.



## మహిళలకు అవకాశాలు, గుర్తింపు ఇచ్చేది
# మా ప్రభుత్వమే

### సోనియా స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడింది.. మహిళల శక్తిని గుర్తించి ముందుకు తీసుకెళ్తున్నాం

- కేంద్రంలో రాష్ట్రపతి నుంచి ప్రధాని, లోక్‌సభ స్పీకర్ వరకు.. అన్ని పదవులు కాంగ్రెస్ ఇచ్చింది
- తెలంగాణలో మహిళలు కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నత శాఖల బాధ్యతలు నిర్వహిస్తున్నారు

మిగతా మెయిన్‌లో

**శేరిలింగంపల్లి :** దేశంలో రాష్ట్రపతి, ప్రధాని, లోక్‌సభ స్పీకర్, ముఖ్యమంత్రులు, పార్టీ అధ్యక్షులు.. అన్ని కీలక పదవులను కాంగ్రెస్ పార్టీనే ఇచ్చిందని, ఉక్కు మహిళ సోనియా గాంధీ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. మహిళలకు సరైన గుర్తింపు, అవకాశా లు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఎక్కడ ఏ అవకాశం వచ్చినా మహిళా అధికారులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యమైన శాఖలకు మహిళలు బాధ్యత వహిస్తున్నారని, హైదరాబాద్ వంటి కీలక జిల్లాకు మహిళా కలెక్టర్ ఉన్నారని, ఎస్ఐబీలో మహిళా అధికారి 700 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యేలా చేశారని ఉదాహరణలు చూపారు. అవకాశం ఇచ్చినప్పుడు మహిళల సమర్థత బయటపడుతుందని, ఈ ప్రభుత్వం అవకాశాలు కల్పి స్తోందని, సద్వినియోగం చేసుకున్నవారు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు.

**మహిళల ఆర్థిక శక్తి పెంపు కోసం చర్యలు**

- ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం
- మహిళా సంఘాలను కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా 1000 బస్సుల యజమానులను చేశాం
- స్వయం సహాయక సంఘాల మహిళలను 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల యజమానులను చేశాం
- స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయం కోసం అమెజాన్‌తో ప్రభుత్వం ఒప్పందం చేయించింది
- మహిళల నైపుణ్యాన్ని గుర్తించి హైటెక్ సిటీ పక్కన 3.5 ఎకరాల్లో 1000 కోట్ల విలువైన 150 స్టాల్స్ ఏర్పాటు చేశాం
- స్థానిక టాలెంట్‌ను గ్లోబల్ టాలెంట్‌గా మార్చే ప్రయత్నాలు చేస్తున్నాం
- మహిళల ఆర్థిక శక్తి పెరగడమే అభివృద్ధి చెందిన దేశాలకు మూలమని, మన దేశంలో మహిళలకు సరైన గుర్తింపు లేదని, మహిళల నైపుణ్యాలను గుర్తించి ముందుకు తీసుకెళ్లే బాధ్యత సంస్థలపై ఉందని మేయర్ పేర్కొన్నారు.

### మూసీ రివర్ ఫ్రంట్‌పై స్పష్టత

మూసీని ప్రక్షాళన చేయాలని అంటున్నారని, కానీ ప్రభుత్వాన్ని ఏమీ చేయనివ్వరని, ప్రభుత్వం ఏ కార్యాచరణ చేపట్టకుండా ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. అహ్మదాబాద్‌లో 10 వేల కుటుంబాలను తరలించి సబర్మతి రివర్ ఫ్రంట్ కట్టారని, వారికి సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని, ఢిల్లీలో యమునా, యూపీలో గంగా రివర్ ఫ్రంట్ చేశారని, కానీ హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. నిర్వాసితులకు సరైన సాయం అందించాలన్న దానిపై స్పష్టత ఉండాలని, 50 మీటర్ల బఫర్ జోన్ ఉందని, అందులో కట్టడాలు జీరో వాల్యూ అవుతాయని తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజం బాగుపడుతుంది

- విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో ముందుకు సాగాలి
- దుర్గం చెరువు సర్పంచ్ లావణ్య మోహన్



**మోమిన్ వేట (జనంసాక్షి) :** మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా విద్యా ఉద్యోగ రాజకీయాలం గాల్లో మహిళలు ముందుకు రావాలని దుర్గం చెరువు గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ పేర్కొన్నారు ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ ం పురస్కరించుకొని గ్రామంలో 90 రోజుల ప్రణాళికలో భాగంగా పరిస రాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ప్రవేశపెట్టిన మహిళలకు సమాన హక్కు ఎంతో ఉపయోగ కర మన్నారు ముఖ్యంగా మహిళల పట్ల చిన్నచూపు చూడకుండా ప్రతి ఒక్కరు సమానంగా భావించాలని అన్నారు. మహిళలపై అత్యాచారాలు వివక్ష రూ పుమాపి నప్పుడే మహిళలకు సమాన హక్కుల పెటుతుందని హామీ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## రోడ్లను ఆక్రమించి కూరగాయలు విక్రయించొద్దు

### మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజబాల్ రెడ్డి



**తాండూరు మార్చి 8 (జనంసాక్షి):** రోడ్లను ఆక్రమించి కూరగాయలు విక్రయించకూడదని మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజబాల్ రెడ్డి పేర్కొన్నారు.పట్టణంలో ని పాత మున్సిపల్ కార్యాలయం ముందు కూరగాయల వ్యాపారులు రోడ్డుపైకి రావద్దని మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజబాల్ రెడ్డి, కమిషనర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసి కూరగాయ వ్యాపారులతో మాట్లాడారు. రోడ్లపైకి వచ్చి పెట్టడం వల్ల అంబులెన్స్ కానీ, ద్విచక్ర వాహనదారులు గాని ఇబ్బందులు ఏర్ప డుతున్నాయని వివరించారు. రేపటి నుంచి రోడ్లపై పెట్టొద్దని పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూరగాయలు అమ్ముకునేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని రోడ్డుపైకి వచ్చి అమ్ముకోవడంతో ట్రాఫిక్ సమస్య వస్తుందని విషయాన్ని గమనించాలని వారు వివరించారు. వారి వెంట మేనేజర్ నరేందర్ రెడ్డి, జవాన్ రమేష్ సుభాష్ లు ఉన్నారు.

## పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం..

## అపరిశుభ్రంగా ఉంటే అనారోగ్యం

### రోడ్లపై చెత్తను ఇష్టానుసారంగా వేస్తే చర్యలు మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి



**తాండూరు (జనంసాక్షి):** రోడ్లపై చెత్తను ఇష్టానుసారంగా వేస్తే చర్యలు తప్పవని మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సాయిపూర్ రోడ్ లోని ఇంటింటికి వెళ్లి ఇంటింటా చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్తను రోడ్లపై వేస్తే జరిమానాలు విధిం చవలసి వస్తుందని చైర్ పర్సన్ ప్రజలకు సూచించారు. మీ పరిసరాలను మీరు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్య ంగా ఉంటారని, అపరిశుభ్రంగా ఉంటే అనారోగ్యానికి పాలై దవఖానాలకు డబ్బులు పెట్టవలసి వస్తుందని ఆమె వివరించారు. మురుగు కాలువలపై అక్రమంగా నిర్మించుకున్న షెడ్లను తొలగించాలని, వర్షాకా లంలో ఇబ్బందులు ఏర్పడుతున్న విషయాన్నికి వివరించారు. కూల్చిన వ్యర్థాలను రోడ్లపై వేయడాన్ని చూసి అక్కడ పరిసరాల ఇండ్ల వారికి ఇలా వేయవద్దని నచ్చ చెప్పారు. చెత్త గార్బేజీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్లు వెంకటయ్య, వార్డ్ ఆఫీసర్లు స్నేహలత రెడ్డి, తేజస్విని, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలకు హాజరైన మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

### మహిళల సాధికారతతోనే సమాజ అభివృద్ధి సాధ్యం అని వ్యాఖ్య



**ఉప్పల్, (జనంసాక్షి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ డివిజన్ ఇందిరా నగర్ ప్రాంతంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రతిభ మాదిగ జాగృతి మహిళా సంఘం మరియు లక్ష్మీనారాయణ కాలనీ మహిళా సంఘం, రామంతాపూర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలను అభినందిస్తూ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక , రాజకీయ రంగాలలో సాధించిన విజయాలను గుర్తించి గౌరవించడానికి జరుపుకునే ప్రత్యేకమైన రోజు అని అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైందని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆమె ఆకాంక్షించారు. మహిళలు విద్య, ఉపాధి, నాయకత్వం వంటి రంగాల్లో ముందుకు వస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ మాదిగ జాగృతి మహిళా సంఘం అధ్యక్షురాలు చెరుకు జయమ్మ, ఉపాధ్యక్షురాలు గంజాయ్ యాదమ్మ, దప్పు సునీత, రాపుల హారిక, చెరుకు లావణ్య, దప్పు మౌనిక, ఒక్కసు శిరీష, నాగోల్ భాగ్యలక్ష్మి, మమత, గంజాయి శిరీష తదితర మహిళలు పాల్గొన్నారు.అలాగే డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ, అలుగుల అనిల్, సురేష్, తోకాట నరేష్, మండల తిరుపతి, గుండె రాజు, మస్క నాగేష్, మీసాల జంగయ్య, ఒక్కసు భానరసింహ, తోకాట నరసింహారావు, పునేందర్, నాగరాజ్ తదితర నాయకులు హాజరయ్యారు. లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షుడు లూకాస్, లక్ష్మీ, పుష్ప, జయ, ఝాన్సీ, నాగేశ్వరావు, సురేందర్ రెడ్డి, సుధాకర్, నామిని నాగరాజు, అనిల్, నిరంజన్, మీసాల రాములు, ఇస్తరాకుల శ్రీను, భాస్కర్ దాస్, ఆర్టీసీ కుమార్, పెద్ద ప్రసాద్, హరి, ఉష, స్వాతి, వినోద్, సీత, పుష్పలత, దేవి, శిరీష, నర్మద, మని, అనిత, అలివేలు తదితరులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల గౌరవం, సాధికారత కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని పలువురు అభిప్రాయ పడ్డారు. మహిళల అభివృద్ధి ద్వారానే సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని వారు పేర్కొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సాహించాలి ఎమ్మెల్యే మర్రి



**మల్కాజిగిరి (జనంసాక్షి):** ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఉద్యమకారుడు మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జేపీసీ వెంకన్న ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని మిర్జాలగూడ డివిజన్ అంబా భవాని టెంపుల్ దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళా సోదరీమణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్త్రీలు అన్ని రంగాల్లో ముందున్నారని వారిని ప్రోత్సహించి ఇంకా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్త్రీలకు గౌరవం ఇచ్చినప్పుడే ఈ సమాజం బాగుపడుతుందని తెలిపారు. స్త్రీని ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సునీత రాము యాదవ్, బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జగదీష్ గౌడ్, కిట్టు, నర్సింగరావు, కాటంరాజు, మల్లేష్ యాదవ్, శ్రీరాములు యాదవ్, బాచి, వెంకటయ్య, లావణ్య, జ్యోతి, పద్మ, ఉపేందర్,బాబురావు, నర్సింగ్, బైరు అనిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నార్సింగి పిహెచ్సీలో ఉచిత వైద్య శిబిరం



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** 99 రోజుల ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం నార్సింగి ప్రభుత్వ పిహెచ్సీ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్యం, సాధారణ వైద్యం, ఎముకల వైద్యం, కంటి, దంత వైద్య పరీక్షలను నిపుణులైన వైద్యులు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు స్థానిక ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచనలు పొందారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు ప్రవళిక కిరణ్, ఉషారాణి, మాజీ ఎంపీటీసీ సాయి ముదిరాజ్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### మహిళా పారిశుధ్య కార్మికులకు సన్మానం ఉచిత ఆరోగ్య శిబిరం



**చేవెళ్ల, మార్చి 08 (జనంసాక్షి):** చేవెళ్ల పురపాలక సంఘ చైర్మన్ సమతావెంకట్ రెడ్డి అధ్యక్షతన, కమిషనర్ వెంకటేశం ఆధ్వర్యంలో చేవెళ్ల పురపాలక సంఘం కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చైర్పర్సన్ సమతావెంకట్ రెడ్డి పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాల మహిళా డాక్టర్లు, మునిసిపల్ మహిళా సిబ్బందితో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘ పరిధిలో నిరంతరం సేవలందిస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. మున్సిపల్ సిబ్బందితో పాటు పరిసర ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రాథమిక తనిఖీలతో పాటు నిపుణులైన వైద్యులు పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంగలి కళ్యాణియాదగిరి, మద్దెల శ్రీనివాస్, అత్తెల్లి మనీషాఅనంత్ రెడ్డి, సోలిపురం సుచితబల్వంత్ రెడ్డి, బక్కరెడ్డి మాధవియాది రెడ్డి, కుర్వ మంగమ్మ మల్లేష్, డప్పు సువర్ణ చందు, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు రాఘవేందర్, పి.ఎం.ఆర్ వైద్య కళాశాల మహిళా వైదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతారం గ్రామంలో తడి-పొడి చెత్త వేర్వేరు సేకరణపై అవగాహన కార్యక్రమం



**చేవెళ్ల, (జనంసాక్షి):**చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో ఆదివారం తడి, పొడి చెత్త సేకరణపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి, ఉప సర్పంచ్ కావలి వెంకటేష్ బాబు గ్రామంలోని పలు వీధుల్లో తిరుగుతూ తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నామ శ్రీకాంత్, వార్డు సభ్యులు ప్రవీణ్ గౌడ్, జుట్టు జయమ్మ, కారోబార్ బాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### సంస్కృతి ఇంటర్నేషనల్

## స్కూల్లో క్రీడా పోటీల ప్రారంభం



**చేవెళ్ల, (జనంసాక్షి)ద:** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన శివారులో ఉన్న సంస్కృతి స్కూల్‌లో ఈడెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. చేవెళ్ల ఇన్‌స్పెక్టర్ భూపాల్ శ్రీధర్, ఎస్సై శిరీష, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈడెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్రెడ్డి, కౌన్సిలర్లు బండారు శైలజ ఆగిరెడ్డి, మంగలి కళ్యాణి, అత్తెల్లి మనీషా అనంతరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెహానా, సుకన్య, కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, డైరెక్టర్లు గాలయ్య, సుజాత, రఘునాథ్ రెడ్డి, నరసింహ గౌడ్, మహేందర్ రెడ్డి, నిరంజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా దక్షత సమితి ఆధ్వర్యంలో

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ఖైరతాబాద్, (జనంసాక్షి) :** మహిళలకు విద్య, నాయకత్వం, సమాన అవకాశాలు అందితే సమాజంలో వారు కీలక పాత్ర పోషిస్తారని ప్రముఖ శిశు హక్కుల కార్యకర్త, ఎంవీ ఫౌండేషన్ స్థాపక కార్యదర్శి డా. శాంతా సిన్హా స్పష్టం చేశారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివా రం మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడు తూ మాట్లాడుతూ మహిళా సాధికారకతోనే వేషాలు అభివృద్ధి సాధ్యమన్నారు. గౌరవ అతిథు లుగా ఈశ్వర్ లక్ష్మీ ఆసుపత్రి అధిపతి, సీనియర్ వైద్య నిపుణురాలు డా. సరోజ్ తపాడియా, రూబ రూ సంస్థ సీఈఓ మోనిషా వేమవరపు, మోడల్ ఎన్ ఇండియా సీనియర్ డైరెక్టర్ పద్మాక్షి నాగరాజ్ పాల్గొని వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళా నాయకులను సత్కరించారు.

## పారిశుద్ధ్య కార్మిక మహిళలకు చీరల పంపిణీ

**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** నగర పరిశుభ్రతను కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బీజేపీ బండ్లగూడ అధ్యక్షులు మహేష్ యాదవ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జీహెచ్‌ఎంసీకి చెందిన పారిశుద్ధ్య కార్మిక మహిళలకు ఆయన చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ వర్షం, ఎండ తేడా లేకుండా ప్రజల ఆరోగ్యం కోసం పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. సమాజం కోసం కష్టపడుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మిక మహిళలను సన్మానించి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నరేష్ యాదవ్ పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రిలో మహిళా సిబ్బందికి సన్మానం



**మర్పల్లి (జనంసాక్షి)** మహిళలు సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని వికారాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిఖిల్ రెడ్డి, మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జగదీశ్వర్ లు అన్నారు. ఆదివారం మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, స్త్రీలను లక్షాధికారిగా చేయాలని డ్వాక్రా సంఘాల ద్వారా పావుల వడ్డీ రుణాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండి రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్, సతీష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## అంబర్‌పేటలో ఘోర రోడ్డు ప్రమాదం

### బస్సు ఢీకొని మహిళ మృతి

**అంబర్పేట్ మార్చి 08 (జనంసాక్షి ):** అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. ఈ ఘటన గోల్నాక ప్రధాన రహదారిపై చోటుచేసుకోవడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన పద్మావతి (50) తన కుమారుడితో కలిసి ద్విచక్ర వాహనంపై గోల్నాక వైపు వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు వారి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటర్‌పై నుంచి కిందపడిన పద్మావతి పైగా బస్సు వెనుక చక్రాలు వెళ్లడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ఆమెను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో ఆదివారం ఉదయం చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆమె కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న అంబర్‌పేట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో గోల్నాక ప్రధాన రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు ట్రాఫిక్‌ను సర్దుబాటు చేసి వాహనాలను మళ్లించారు.




## చట్టసభలలో 44% రిజర్వేషన్లకై ఉద్యమిస్తాం

### మహిళా సమాఖ్య మండల కార్యదర్శి కొప్పుల సరిత



**హయత్ నగర్, (జనంసాక్షి):** 115వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారత కమ్యూనిస్టుపార్టీ హయత్ నగర్ మండల పార్టీ కార్యాలయంలో మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు కర్నే సుజాత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా సమైక్య మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల సరిత మహిళా సమైక్య జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ కుటుంబంలో, సమాజంలో మహిళలపై జరుగుతున్న వివక్ష, హింసకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని అన్నారు. గ్రామీణ, పట్టణం మహిళలకు వారి హక్కుల గురించి విద్య, ఆస్తి హక్కు, చట్టపరమైన రక్షణ వంటి విషయాలను తెలియజేశారు. చట్ట సభలలో మహిళలకు 44 శాతం రిజర్వేషన్లకే పోరాడాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు అరుణ, పారిజాత, అనిత, భాగ్య, ఆదిలక్ష్మి, శివ జ్యోతి, పద్మ, శిల్ప, రాధ, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి ఏశమల్ల మమత, పాల్గొన్నారు.

### అంతర్జాతీయ మహిళా సదస్సు కార్యక్రమానికి

## చేవెళ్ల మహిళా సంఘాలు



**చేవెళ్ల, (జనంసాక్షి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ నగరంలోని బంజారా భవన్లో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా సదస్సు కార్యక్రమానికి చేవెళ్ల నుంచి మహిళా సంఘాల సభ్యులు ఆర్టీసీ బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, సిసి ప్రభాకర్, సాగర్, నర్సింలు, యాదయ్య, చేవెళ్ల మండల మహిళా సమాఖ్య గ్రామ సంఘాల సభ్యులు, సమాఖ్య సభ్యులు తదితరులు ఉన్నారు.

### ఘనాపూర్ గ్రామంలో రావులపల్లి

## సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**మర్పల్లి (జనంసాక్షి):** మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్త జైపాల్ కుమారుడు బంతి ఆకస్మితంగా మరణించడం మరణించాడు. నాయకుల ద్వారా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబ సభ్యులనుకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. అంత్యక్రియల కొరకు మృతుని కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపించారు. పంపిన ఆర్థిక సహాయాన్ని శంకర్, మాజీ ఎంపీటీసీ బిచ్చన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్, మాచెందర్, ప్రభాకర్, తదితరులు మృత్యుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### సేవా రంగాల్లో మహిళల పాత్ర వెలకట్టలేనిది

### మాజీ కార్పొరేటర్ ముంతాజ్ ఫాతిమా

**మల్కాజిగిరి జనంసాక్షి):** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, వారు అందించే సేవలు వెలకట్టలేనివని మౌలాలి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముంతాజ్ ఫాతిమా అమీనుద్దీన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మౌలాలిలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు బల్దియా మహిళా పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి అల్పాహారం ఏర్పాటు చేసి, గౌరవ సూచికంగా చీరలను పంపిణీ చేశారు. అనంతరం ముంతాజ్ ఫాతిమా మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు , పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. వారి నిరంతర కృషి వల్లే సమాజం ఆరోగ్యంగా, అభివృద్ధి దిశగా సాగుతోందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ విజయాలు సాధిస్తున్నారని, మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీనుద్దీన్, భాగ్యనంద్ రావ్, సంతోష్ నాయుడు, ఆది నారాయణ, వంశీ ముదిరాజ్, సందీప్, రాజశేఖర్, జానకి రామ్, రాజు ముదిరాజ్, బాలస్వామి, సాయి కిరణ్, నవాబ్, గణేష్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.



### బాధ్యతలు చేపట్టిన కాప్రా ప్రింట్

## మీడియా నూతన కార్యవర్గం



**కాప్రా, (జనంసాక్షి) :** నూతనంగా ఎన్నికైన కాప్రా ప్రధాన పత్రికలు సీనియర్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు , శ్రీ విజయ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు సాయి కిరణ్ దీక్షితుల చేత ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నూతన క్లబ్బు ద్వారా సమాజ ఉద్ధరణ తో పాటు సభ్యుల అభ్యున్నతికి పౌరోహితులు ఆశీస్సులు అందజేశారు.అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి, ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శ్రీనివాస్, కోశాధికారి వట్టిపల్లి సురేష్, ఉపాధ్యక్షులు పలుగుల పవన్, లక్కిడి బాల్రెడ్డి, కార్యదర్శిగా రోజా రాణి, కార్యనిర్వహణ కార్యదర్శి గడ్డమీద బాలరాజు గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన తోటి మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్య, వైద్య, వినోదాత్మకమైన అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి సభ్యుల విశ్వాసాన్ని చురగొనేలా ముందుకు సాగుతామన్నారు. అందరి సహకారం, సమిష్టి కృషితో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కేసి మోహన్, చంద్రమౌళి, క్యాసాని సత్యనారాయణ, కడియాల రమేష్, సహదేవా చారి, ఉల్లోజు శ్రీనివాస్, గుమ్మడి హరిప్రసాద్, రుద్రగోని నర్సింగ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. .మహిళా దినోత్సవ కార్యక్రమం... పదవి బాధ్యతల స్వీకరణ అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కాప్రా ప్రింట్ మీడియా ప్రధాన పత్రికలు సీనియర్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మహిళా జర్నలిస్టు గుమ్మడి రోజా ను ఘనంగా సన్మానించారు.

### మణికొండలో మహిళల కోసం

## షీ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్




**రాజేంద్రనగర్,(జనంసాక్షి):** మణికొండలో మహిళల కోసం కనీసం షీ టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేయలేదని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 5 సంవత్సరాలుగా మణికొండలో మహిళలకు అవసరమైన ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా అధికారులకు రాలేదని ఆరోపించారు.ఐటీ కారిడార్‌గా వేగంగా అభివృద్ధి చెందుతున్న మణికొండ పరిసర ప్రాంతాల్లో విద్యార్థినులు, ఉద్యోగినులు, గృహ సహాయకులు, వీధి వ్యాపారులు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నప్పటికీ మహిళలకు అవసరమైన ప్రజా మరుగుదొడ్ల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా షేక్‌పేట్ పైప్‌లైన్ రోడ్, ఓయూ కాలనీ మర్రిచెట్టు రోడ్, గోల్కొండ చింత చెట్టు–అల్కాపూర్ రోడ్, పుప్పాలగూడ రోడ్, మణికొండ జంక్షన్ ప్రాంతాల్లో మహిళల కోసం ప్రజా మరుగుదొడ్లు లేకపోవడం సమస్యగా మారిందని పేర్కొన్నారు. మహిళల గౌరవం, ఆరోగ్యం, భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి మణికొండలోని ప్రధాన ప్రాంతాల్లో షీ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అవసరమైతే సమీప ఐటీ కంపెనీల కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ సహకారంతో ఈ సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ చేసిన వారిలో ఉపేంద్ర నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సుమనళిని, బొడ్డు శ్రీధర్, దేవిప్రియ ఉన్నారు.

### కాశిరెడ్డి గూడ గ్రామములో

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక



**ఫరూఖ్ నగర్ (జనంసాక్షి):** ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం లోని కాశిరెడ్డిగూడ గ్రామంలో గ్రామా సర్పంచ్ రమలింగం గౌడ్, కార్యదర్శి వాసవ చారి, వార్డ్ మెంబెర్స్ కలిసి పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు.గ్రామా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో 99 రోజుల కార్యక్రమాలను ప్రభుత్వ ఆదేశాలతో ఘనంగా నిర్వహించాలన్నారు.ముఖ్యంగా గ్రామ స్థాయిలో పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యం, రహదారి భద్రతలో భాగంగా, సంక్షేమం, పిల్లల భద్రత, డ్రగ్స్‌కు అడ్డుకట్ట, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్యా, యువత, క్రీడలు, మహిళల సంక్షేమం, పర్యావరణంపై కార్యక్రమాలు 99 రోజుల్లో దశలవారీగా చేపడతామని అన్నారు.పంచాయతీ సిబ్బంది ప్రజలు పాలకులు సమన్వయం తో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**నవాబు పేట్ (జనంసాక్షి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించినారు. డాక్టర్ రోహిత్ మాట్లాడుతూఆసుపత్రి సిబ్బంది అంగరంగ వైభవంగా ఆడుతూ పాడుతూ ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ ఇది కేవలం సమాజంలో మహిళల శ్రమ, త్యాగం మరియు వారి గొప్పతనాన్ని గుర్తించే ఒక గొప్ప సందర్భం. "స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు." సృష్టిలో స్త్రీ ప్రాధాన్యత గురించి అన్నట్లు మహిళ లేని సమాజాన్ని మనం ఊహించలేము. తల్లిగా, సోదరిగా, భార్యగా, కుమార్తెగా కుటుంబానికి వెన్నుముకగా నిలవడమే కాకుండా, విద్య, వైద్యం, వ్యాపారం, అంతరిక్షం, రాజకీయం ఇలా అన్ని రంగాలలో మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రోహిత్, సూపర్డెంట్లు, ఏఎన్ఎం, జీన్యం, వివిధ గ్రామాల స్టాఫ్ నర్సులు ఆశ వర్కర్లు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను పకడ్బందీగా అమలు చేయాలి

### వికారాబాద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్



**బొంరాస్ పేట, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలను ప్రతిరోజు క్రమం తప్పకుండా పకడ్బందీగా అమలు చేయాలని వికారాబాద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు.ఆదివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక యాక్షన్ ప్లాన్ లో భాగంగా బొంరాస్ పేట మండలంలో పర్యటించారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో భవన నిర్మా ణానికి సంబంధించి రిపేరింగ్ పనులను పరిశీలించారు.అనంతరం రేగడి మైలారం గ్రామంలోని కంపోస్టు షెడ్డును పరిశీలించారు.తడి,పొడి చెత్త వేరు చేయడం,నాడెపు కంపోస్టు ఎరువుల తయారీ మొదలగు వాటిని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట ఎంపీడీవో వెంకన్ గౌడ్, మండల పంచాయతీ అధికారి రవి నాయక్,గ్రామపంచాయతీ అధికారి రవి నాయక్,గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### హెచ్‌పివి టీకా గర్భాశయ

## ముఖద్వార క్యాన్సర్ నివారణలో కీలకం

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పివి టీకా కీలక పాత్ర పోషిస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శంషాబాద్ ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ఈ టీకా కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ముఖ్యంగా 9 నుంచి 14 ఏళ్ల వయస్సు గల బాలికలకు హెచ్‌పివి టీకా ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చని ఆయన అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చుతో లభించే ఈ టీకాను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు లేకుండా తమ పిల్లలకు టీకాలు వేయించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆరోగ్య సిబ్బంది, మహేందర్ రెడ్డి, మాజీ నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ డి. వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**యాచారం , మార్చి 8 (జనంసాక్షి):** నంది వనపర్తిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. సర్పంచి రాయకండి విజయ్ కుమార్ అంగన్వాడి టీచర్లు ఆయాలు, ఆషాలు, మహిళా సంఘాల మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. సర్పంచ్, విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కొంగరి యాదగిరి, జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అధ్యక్షులు లోకం కృష్ణ, మహిళల సేవలను కొనియాడుతూ వారందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. మహిళల సమాజ నిర్మాణానికి బలమైన పునాది అని చెప్పారు. అంతేకాకుండా మహిళా సాధికారతే మహిళా అభివృద్ధికి దారి చూపుతోందని చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎం, విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, వివిధ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు

### మోమిన్ పేట సిఐ. జి వెంకట్

**మోమిన్ పేట మార్చి 8 (జనంసాక్షి):** మతసామరస్యానికి ప్రత్యేకగా ఇఫ్తార్ విందులు ఎంతగానో దోద పడతాయని మోమిన్ పేట సిఐ. జి వెంకట్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ని సామాజిక సేవా కార్యకర్త మహమ్మద్ రఫీ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి కార్యక్రమానికి సిఐ వెంకట్ ఎస్సై భరత్ భూషణ్లతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో కఠోరమైన నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు ఉంటూ దైవ ప్రార్ధనలతో కాలం గడుపుతారు అన్నారు. ఇఫ్తార్ విందు ఇచ్చిన రఫీ మాట్లాడుతూ పవిత్ర మాసమైన రంజాన్ నెలలో ముస్లిం సోదరులు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసమున పురస్కరించుకొని నియమ నిష్టలతో ఉంటూ మైనార్టీ సోదరులకు ఇచ్చినఇఫ్తార్ విందులో పాల్గొన్న మోమిన్ పేట సీఐ. జీ వెంకట్. ఎస్సై భరత్ భూషణ్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ ఆహ్వానాని పురస్కరించుకొని ఇఫ్తార్ విందులో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు అనంతరం శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ బిఆర్ఎస్ నాయకులు. అప్సర్ షరీఫ్, వార్డు సభ్యులు సలీం, అప్సర్ గ్రామ పెద్దలు తదితరులు, ఇఫ్తార్ విందులో మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మానసిక ఆరోగ్య సేవల్లో విశిష్ట కృషికి

## డాక్టర్ నోముల వెంకటేశ్వర్లుకు తెలంగాణ బెస్ట్ సైకాలజిస్టు అవార్డు



హయత్ నగర్, మార్చి 08 (జనంసాక్షి): సర్ సి.వి. రామన్ అకాడమీ సాంస్కృతిక సేవా సంస్థ కార్యదర్శి మహేంద్రవాద వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 38వ సేవా ఉగాది మహోత్సవం సికింద్రాబాద్ లోని హరిహర కళా భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఎం ఎల్ సి శంకర్ నాయక్, డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, శ్రీ కృష్ణ చాముండేశ్వర మహర్షి, మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలరపు లింబాద్రిల ముఖ్య అతిథులుగా హాజరై, హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్, ప్రముఖ సైకాలజిస్టు డా. నోముల వెంకటేశ్వర్లు కి మానసిక ఆరోగ్య సేవలో విశిష్ట కృషికి తెలంగాణ బెస్ట్ సైకాలజిస్టు అవార్డు -- 2026 ను ప్రదానం చేశారు. డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు కి గోల్డ్ మెడల్, స్వర్ణ ఘంటా కంకణం, అవార్డు ట్రోఫీ, సర్టిఫికేట్, శాలువాతో ఘన సన్మానం చేశారు.గత 15 సంవత్సరాలుగా మానసిక ఆరోగ్య రంగంలో సేవలు అందిస్తున్న డా. వెంకటేశ్వర్లు, ఇప్పటివరకు దాదాపు 5000 మంది విద్యార్థులు, వందలాది కుటుంబాలకు కౌన్సెలింగ్ సేవలు అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 300కు పైగా విద్యాసంస్థలను సందర్శించి మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 50కు పైగా ఉచిత వైద్య, మానసిక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 1,00,000 మొక్కలను పంపిణీ చేశారు. ఎఫ్.ఎం రేడియో కార్యక్రమాలు, టీవీ చర్చలు, పత్రికా వ్యాసాలు, ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ద్వారా మానసిక ఆరోగ్యంపై విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఆయనకు బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, గవర్నర్ సి. రంగరాజన్ చేతుల మీదుగా సన్మానాలు లభించాయి. అదేవిధంగా జె సి ఐ సంస్థ నుండి రాష్ట్ర, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, శారద ఎడ్యుకేషనల్ సొసైటీ అవార్డు, వింగ్స్ అఫ్ ఫైర్ ఎక్స్ లెన్సీ అవార్డు, తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ నుండి తెలంగాణ బెస్ట్ సైకాలజిస్టు అవార్డు -- 2025 అందుకున్నారు. ఈ సందర్భంగా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు, మానసిక ఆరోగ్య కార్యకర్తలు డా.నోముల వెంకటేశ్వర్లుని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో సేవలందించిన అవార్డు గ్రహీతలు, అభిమానులు, పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు




మర్పల్లి (జనంసాక్షి): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పరిధిలోని సిరిపు రం ఎస్సీ బాలుర వసతి గృహంలో ఆదివారం 10 తరగతి విద్యార్థులకు వీడ్కో లు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ తుల్జారామ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించడంలో 10 తరగతి కీలకమని తెలిపారు. ఈ పరీక్షల్లో అధిక మార్కులు సాధించి అందరూ ఉత్తీర్ణు లు కావడంతో పాటు హాస్టల్‌కు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన సూచించారు.విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తోందని, అందుకు తగిన విధంగా కష్టపడి చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి తమ ఆశయాలను సాధించాలని వార్డెన్ కోరారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట్ ఎస్సీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి జైపాల్ రెడ్డి, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో హెచ్‌పివి

### వ్యాక్సినేషన్ ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



హయత్ నగర్, మార్చి 08 (జనంసాక్షి): వనస్థలిపురం లోని ఏరియా హాస్పిటల్ లో క్యాన్సర్ నివారణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు హెచ్.పీ.వీ వ్యాక్సిన్( హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మరి విస్తరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఏటా కొత్తగా 55 నుంచి 60 వేల వరకు క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి అని అన్నారు. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే క్యాన్సర్ ముప్పును చాలా వరకు తగ్గించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం, వనస్థలిపురం సూపరిడెంట్లు నాగేందర్, కృష్ణ, వనస్థలిపురం ఆర్.ఎం.ఓ.జయమాల, డాక్టర్లు గఫర్, అనిత, కిరణ్, గీత, అర్చన, సుస్మిత, స్వర్ణలత, తిరుమల రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, అనురాధ, మాధవి, అరుణ, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని మహిళలకు సన్మానం

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి మిట్ట కోడూర్ గ్రామ సర్పంచ్ పి మాణిక్యం



పోదూరు మార్చ్ 8 (జనంసాక్షి): మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత పదవులు స్వీకరించాలని విద్యా ఉద్యోగం రాజకీయ రంగాల్లో రాణించాలని మిట్ట కోడూర్ గ్రామ సర్పంచ్ పి మాణిక్యం పేర్కొన్నారు ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఆశ వర్కర్లకు ఏఎన్ఎం లకు గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మహిళలందరూ తమ వంతు పాత్ర పోషిస్తూ తమకు కేటాయించిన పనులను చక్కగా చేపట్టినప్పుడే గ్రామానికి మంచి పేరు వస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేష్ వార్డు సభ్యులు మహిళా సంఘాల నాయకులు డ్వాక్రా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిలో వెలుగులు నింపిన సలావుద్దీన్, రవీందర్



ధారూర్ (జనంసాక్షి): ఓ నిరుపేద కుటుంబంలో వెలుగులు నింపిన పాతేనగర్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ సలావుద్దీన్. వార్డు మెంబర్ బేగారి రవీందర్.స్పందించి మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి చెందిన పైల్వాన్ మహబూబ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు.గత ఆరు నెలలుగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో బిల్లు చెల్లించలేదని ఇంటికి కరెంట్ సరఫరా నిలిపివేశారు.ఎన్ని మార్లు విద్యుత్ శాఖ అధికారులను వేడుకొన్న ఫలితం శూన్యం.గ్రామానికి సంబంధించిన వాట్సాప్ గ్రూపులో సమాచారం తెలుసుకున్న పాతేనగర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ సలావుద్దీన్.గ్రామ వార్డు మెంబర్ బేగరి రవీందర్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి తమకు తోచిన సహాయం అందించి గృహానికి విద్యుత్ వేయించారు.దీంతో గ్రామస్తులు యువకులు వీళ్లు చేసిన మంచి పనికి వాళ్లకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ధారూర్ (జనంసాక్షి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మైలారం సర్పంచ్ శాంతి బాయి.దేవేందర్ నాయక్ మహిళలకు హృద యపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. .సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలు ప్రతి రంగంలో ముందంజలో నిలిచి తమ ప్రతిభను చాటుకు ంటున్నారని ఆమె అన్నారు.కుటుంబం నుంచి దేశ అభివృద్ధి వరకు మహిళల కృషి అమూల్యమని తెలిపారు.మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. మహిళలు ధైర్యంగా ముందడుగు వేస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని శాంతి బాయి దేవేందర్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా మహిళాలకు సన్మానం చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో మైలారం ఉప సర్పంచ్ రవి నాయక్.వార్డు మెంబర్ శానుబాయి.మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య.స్కూల్ చైర్మన్. మహిళా సోదరీ సోదరీమణులు గ్రామస్తులు పాల్గొన్నా

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




నవాబుపేట్ (జనంసాక్షి): నవాబ్ పేట్ మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో మహిళా పోలీసు సిబందిని శాలవతో సత్కరించిన నాయకులు.ఈ సందర్భంగా మేడిపల్లి వెంకటయ్య మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో మండల వర్కర్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, శివ ప్రసాద్ నవాబుపేట్ సర్పంచ్ గాజుల గూడెం నరసింహారెడ్డి, మండల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కర్ణం రఘు, రాష్ట్ర మాజీ యూత్ జనరల్ సెక్రెటరీ గణపురంప్రసాద్ కుమార్ పులుమామిడి సర్పంచ్ నరసింహులు , ఎల్లకొండ సర్పంచ్ కొండల్ యాదవ్,యావపూర్ గ్రామ సర్పంచ్ శివలీలల కృష్ణ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి , తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ అనం తగిరిపల్లి ప్రభాకర్,ఉప సర్పంచ్ మల్లేష్ సంజీవులు , వెంకట్ పాల్గొన్నారు.

## మహిళలు ఐక్యత, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి : రూపా రెడ్డి



రాజేంద్రనగర్, (జనంసాక్షి): మహిళలు ఐక్యతతో ముందుకు సాగుతూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని మణికొండ బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు రూపా రెడ్డి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నార్సింగ్ సర్కిల్ మణికొండ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆమె ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భ ంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తు న్నారని ఆమె పేర్కొన్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపి ంచుకొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయ, చంద్రప్రియ, షకీలా రెడ్డి, సంధ్య, అనూష ,అంశు, అంజలి, సుధా పాల్గొని విజయవంతం చేశారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళల దినోత్సవ వేడుకలు

**సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అరికట్టాలి**

**క్రీడల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేసిన గాధిర్యాల్ సర్పంచ్ టి మాణిక్యమ్మ,**



**మహమ్మదాబాద్,మార్చి 8 (జనంసాక్షి) :** అంతర్జాతీయ మహిళల దినోత్సవం పురస్కరించుకొని, మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ మాణిక్యమ్మ,ఆదివారం నాడు మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాధిర్యాల్,అముదలగడ్డ తండా,ఆయా గ్రామాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా,గాధిర్యాల్ గ్రామంలో తోటి మహిళలకు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని,ఆటల పోటీలు నిర్వహించారు.ఈపోటీలలో పాల్గొని గెలుపొందిన మహిళలకు గ్రామ సర్పంచ్ టి మాణిక్యమ్మ బహుమతులు అందజేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..మహిళలు అన్నిరంగాలలో ముందుండాలి అన్నారు,ఒక మహిళ అమ్మగా,అక్కగా,చెల్లిగా,అనేక పాత్రలు పోషిస్తుందన్నారు.మహిళగా జన్మించినందుకు చాలా సంతోషకరమని అన్నారు. గ్రామంలో మహిళలకు ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సర్పంచి మాణిక్యమ్మ సూచించారు.ఈసందర్భంగా,పారిశుద్ధి కార్మికురాలని శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు,గ్రామ మహిళలు అంగన్వాడి టీచర్,ఆశ వర్కర్లు,ఆముదాలగడ్డ తండా సర్పంచ్ రామ్ చందర్,పంచాయతీ కార్యదర్శిలు హాజీ,వెంకట్రాములు,కారబర్ లాలు,బాలరాజ్,పారిశుద్ధి కార్మికులు పాల్గొన్నారు.

# మణికొండలో మహిళల కోసం షీ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి




**రాజేంద్రనగర్,మార్చి8(జనంసాక్షి) :** మణికొండలో మహిళల కోసం కనీసం షీ టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేయలేదని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 5 సంవత్సరాలుగా మణికొండలో మహిళలకు అవసరమైన ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా అధికారులకు రాలేదని ఆరోపించారు.ఐటీ కారిడార్‌గా వేగంగా అభివృద్ధి చెందుతున్న మణికొండ పరిసర ప్రాంతాల్లో విద్యార్థినులు, ఉద్యోగినులు, గృహ సహాయకులు, వీధి వ్యాపారులు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నప్పటికీ మహిళలకు అవసరమైన ప్రజా మరుగుదొడ్ల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా షేక్‌పేట్ పైప్‌లైన్ రోడ్, ఓయూ కాలనీ మర్రిచెట్టు రోడ్, గోల్కొండ చింతచెట్టు – అల్కాపూర్ రోడ్, పుప్పాలగూడ రోడ్, మణికొండ జంక్షన్ ప్రాంతాల్లో మహిళల కోసం ప్రజా మరుగుదొడ్లు లేకపోవడం సమస్యగా మారిందని పేర్కొన్నారు. మహిళల గౌరవం, ఆరోగ్యం, భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి మణికొండలోని ప్రధాన ప్రాంతాల్లో షీ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అవసరమైతే సమీప ఐటీ కంపెనీల కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ సహకారంతో ఈ సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ చేసిన వారిలో ఉపేంద్ర నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సుమనళిని, బొడ్డు శ్రీధర్, దేవిప్రియ తదితరులు ఉన్నారు.

# సందడిగా సాయి శ్రీజల వివాహం

## దమ్మాయిగూడలోని ఆరాధ్య కన్వెన్షన్‌లో కనువిందుగా వేడుక



**కాప్రా (జనంసాక్షి) :** మేడ్చల్ నియోజకవర్గం దమ్మాయిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు, శ్రీలత దంపతుల కుమార్తె సాయి శ్రీజ వివాహం విష్ణువర్ధన్‌తో దమ్మాయిగూడలోని ఆరాధ్య కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, మాజీ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కూడా పాల్గొని వధూవరులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్‌లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

## కూల్చివేయాలని స్థానికుల డిమాండ్ • ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

**రాజేంద్రనగర్, మార్చి 8 (జనంసాక్షి) :** జిహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ జాగీర్ ప్రాంతంలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా దర్గా కాలీజ్ ఖాన్ ప్రాంతంలో కేవలం 20 అడుగుల రహదారి ఉన్నప్పటికీ సరైన అనుమతులు లేకుండా, అనుమతులకు విరుద్ధంగా ఏకంగా 6 అంతస్తుల అక్రమ భవన నిర్మాణాలు జరుగుతున్నాయి.ఈ నిర్మాణాలు ప్రారంభ దశలోనే అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణి అవలంబించడం, వాటికి తోడు రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని కమర్షియల్ నిర్మాణాలు చేపట్టడం కూడా ఈ ప్రాంతంలో సాధారణంగా మారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దర్గా కాలీజ్ ఖాన్, బండ్లగూడ జాగీర్, హైదర్ షా కోట్, శాలివాహన నగర్ ప్రాంతాల్లో 60, 250, 300 గజాల స్థలాల్లో అక్రమంగా సెల్లార్ల తవ్వడం, అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని, ఈ నిర్మాణాల వెనుక కొంతమంది మాజీ ప్రజాప్రతినిధుల అండదండలు ఉండడంతో బిల్డర్లు రెచ్చిపోతూ అధికారులను ప్రభావితం చేసి నిర్మాణాలను సజావుగా పూర్తి చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం జరుగుతోందని కూడా స్థానికులు పేర్కొంటున్నారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేయడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారులపై ప్రస్తుతం నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనాలు పూర్తయిన తర్వాత ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రమై, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ అంతస్తులు, సెల్లార్లను వెంటనే కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఈ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలతో ట్రాఫిక్ సమస్య తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.






